# పొద్దుమారిన

మనవాళ్ళు, పరాయివాళ్ళు ... బంధువులు, స్నేహితులు అన్నమాట లేకుండా ప్రతి ఒక్కరూ 'అఖిల' కి చెప్పజూశారు. ఎవరెంత చెప్పబోయినా, బుజ్జగించబోయినా 'ససేమీ' అంది అఖిల. చేసేదేంలేక మొహాలు వేళ్ళాడేసుకుని మేడ దిగివచ్చినవారే అంతాను.

**మూలం: ఆశాపూర్ణాదేవి**

**అనువాదం: వి.ఆర్.దేవి**

జరుగుతున్నదంతా ఒక కంట కనిపెడుతూనే వున్నాడు సతీనాథ్. తను రంగప్రవేశం చేస్తేగాని పని సానుకూలపడేలా లేదనిపించిందతనికి. తీవ్రమైన తన కోపానికి స్వరకల్పన చేస్తున్న వాడికి మల్లే ... అఖిలతో అన్నాడు గదా, "... చాలా అసందర్భంగానూ, అనుచితంగానూ ప్రవర్తిస్తున్నావ్ నువ్వు. పెళ్ళికొచ్చిన పెద్దవాళ్ళ ముందు నట్టింట్లో పరువు కూడా ... లేకుండా చేశావ్. కనీసం నీ మర్యాదనైనా కాపాడుకో. ఇహ మేడ దిగిరా. ఆ ..." అంటూ కోపంతో దీర్ఘశ్వాస తీశాడు కూడానూ.

అసలది మూడో అంతస్తు మాటేగాని, ఒకటే గది. అఖిల కోసం ప్రత్యేకంగా ఆ గది కట్టించారా అనిపిస్తుంది చూస్తున్నవాళ్ళకి. ఎందుకంటే ... కారు నల్లని అఖిల జీవితంలాగే, ఆ గదిలో కూడా 'చీకటమ్మ' వాసం చేసినా ... ఆమె బతుకులో లేని వన్నెపాటి వెలుతురుంటుంది అక్కడ. ఆ మాత్రం దానికే సంబరంతో నిమ్మళించే అఖిల ... అదిగో తన గది గుమ్మానికి ఆనుకుని నిల్చుంది. వెలుగునీడల పతాకికలకి పట్టుకొమ్మలా నిల్చున్న అఖిలని చూసి, "ఇంత తంతుకీ కారకురాలయినా ... ఏమీ ఎరగని దానికిమల్లే ఎలా నిల్చుందో చూశారా!? పరుసకి అన్నగారే కాని తండ్రి వంటివాడు. అంతవాడు గుమ్మంలోకి వచ్చి పిలిస్తే మాట తీసివెయ్యలేదు కదా! అంచేత వచ్చి తీరుతుంది. రాదూ ... తన భర్తగానే [illegible]

పెట్టేసుకోవాలి. తప్పదు మరి." ప్రేక్షకుల్లా మిగిలిన బంధుమిత్రుల ఆలోచనలన్నీ ఇలా పలు రకాలుగా సాగిపోతున్నాయి.

అంతలో

"ఈ వయసులో ... అందులోనూ ఇంత పొద్దు పెడిలో ఈ మెట్లన్నీ ఎక్కి పైకెందుకు వచ్చావ్? [illegible] ఏము. ఎప్పుడో నేను చెప్పానే చెప్పాను..." అన్నగారి కంఠంలోకి [illegible]

ఆమె మాట పూర్తి చెయ్యనివ్వకుండానే మధ్యలో అందుకుని "చెప్పు చెప్పినే చెప్పావు. నేను వినినే విన్నాను." వెటకారపు గొంతుతో ఇంకా ఇలా అన్నాడు – "విన్నా చెప్పా [illegible] నీకు నచ్చింత అర్థంచినా ఎవ్వరి మాటా వినలేదని, తన విధానం నచ్చచెప్పినా నువ్వు

క్రిందికి దిగి రావడానికి చెవులు కొరుక్కుంటున్నారనీ ... ఎవరికి మీ వదినమ్మ చేతులు జోడించినా నువ్వు నీ హఠం మానలేదని ... అన్నీ ... సమస్తమూ విన్నాను. అన్నీ వినికూడా ..." ఇలా అగ్గిమీద గుగ్గిలం అయిపోయాడు సతీనాథ్.

అఖిల ఏమనుకుంటున్నదీ తెలీట్లేదు. పెదవి విప్పితే పోయింది. కనీసం ఆమె ముఖకవళికల్ని బట్టి గ్రహించుకుందామా అంటే ... గుమ్మం దాటి బయటికే రావట్లేదు. రామాయణంలో సీతమ్మవారికి లాగా ... ఆమె గది గుమ్మం ముందు గీత గీసి, ఆ గీత దాటి రావద్దని ఎవరన్నా శాసించారా ఏం చెప్మా ... ! గీత దాటితే ఏ రావణాసురుడి చేతుల్లోనో చిక్కుకుంటానన్న భయమేమో! ఏది ఏమైనా కొంతసేపన్నా ఆమెని ఒంటరిగా వదిలెయ్యొచ్చు గదా!

తలుపులు మూసేసి, గదిలో మంచంమీద వాలిపోయే అఖిలని, ఆమె ఇష్టానికి ఆమెని వదిలెయ్యొచ్చు గదా! పోనీ అదన్నా చేస్తే బావుణ్ను.

ఎందుకంటే పొద్దున్నుంచీ ప్రవాహం లాగ జనం వస్తూనే వున్నారు. క్రిందకి రమ్మని చెప్తూనే వున్నారు. "పెళ్ళికి ఎంతమంది వచ్చారో చూడు ... అందరూ నిన్నడిగేవారే. ఎక్కువసేపు కూర్చోవద్దులే. అందర్నీ ఒకసారి అలా ... అలా ... పైపైన పలకరించేసి రా" అని ఒకరంటే "పోనీ మీ అన్నయ్య ఎంత అందమైన అల్లుడ్ని సంపాదించాడో చూడాలని లేదా?" అని మరొకరంటే ... "ఓ అత్తయ్యా! పెళ్ళి కూతురుకివ్వాల్సిన వస్తువులన్నీ సగం సగం వున్నాయి, చేస్తూ చేస్తూ మధ్యలో వదిలేశావ్. 'బాబా'కి నీ మీద చాలా కోపం వచ్చింది. ఒకసారియి వచ్చిపోమ్మా..." ఎటు విన్నా ఇవే పిలుపులు, ఇవే అభ్యర్థనలు. అఖిల మాత్రం శిలా విగ్రహంలా ఏమంది ఏమన్నట్లే వుంది. పైగా అంటుంది గదా– "నాకు విపరీతమైన తలనొప్పి" మొత్తానికి అన్నిటికీ కలిపి ఇదే సమాధానం.

పోనీ ఉదయం ఏమైనా జరిగిందా అని అంతా

వితర్కించారు కూడానూ ... ఏమీ జరిగిన దాఖలా లేదు. ఏదన్నా జరిగితే కదా మర్చిపోవడానికి ...? విడివడని చిక్కుముడిలా అంతా అగమ్యగోచరంగా వుంది. ఆమె కోపానికి, విరసనకి కారణం తెలియట్లేదు.

పెళ్ళి పనులంటూ మొదలుపెట్టిందగ్గర్నుంచీ, ఈనాటి ఉదయం వరకూ అన్ని పనులూ అఖిలే చేస్తూ వచ్చింది. వంటిల్లు నుండి, సామాను గది, డైనింగ్ రూమ్, ఆఖరికి దేవుడి గది వరకూ అన్నీ అఖిల అజమాయిషీలోనే వున్నాయి. మరి ఉదయం ఏం జరిగిందో ఏవిటో రంగంలోంచి తప్పుకుంది. అయితే సాయంత్రానిగ్గానీ ఆమె నిష్క్రమణ అజలోకి రాలేదు. అయితే ఎప్పుడొచ్చిందిట ఆమె ప్రస్తావన? పెళ్ళంతా అయింతర్వాత, పెళ్ళికూతురికివ్వాల్సిన సామాన్లన్నీ ఒక చోట చేర్చి సర్దుతున్నప్పుడు అదిగో అప్పుడొచ్చింది ఆమె ప్రస్తావన.


"ఏది అఖిల? ఎక్కడుంది..." అంటూ అంతా ప్రశ్నించేవారే. "పెళ్ళికూతురికి ఇవ్వాల్సిన పసుపు కుంకుమలు ఎక్కడున్నాయ్? పెళ్ళికూతురు మొహానికప్పే ముసుగు తెర ఏది? ఒక్కటంటే ఒక్క వస్తువు కనిపించడం లేదు." పెళ్ళికూతురి తల్లితోసహా ఏ వస్తువు ఎక్కడున్నదీ ఒక్క అఖిలకి తప్ప మరొకరికి తెలీదు.

"ఎంత పెళ్ళికూతురి తల్లయితే మాత్రం ఇవన్నీ చూస్తూ కూర్చుంటే ... పెళ్ళికొచ్చిన అతిథుల్నెవరుట ఆహ్వానించేది? ఆదరించేదీ ... నోరారా పలకరించేదీ...? ఇవన్నీ తనకి తెలియకా ... మతిస్థిరంలేని భర్తని పట్టుకుని ఒంటరిగా కూర్చోడానికి ... ఇదిటండీ సమయం? ఎటూ మతిలేని వాడాయే ... ఒకటో రెండో నిద్రమాత్రలిచ్చి పడుకోబెట్టేసి ... ఝామ్మంటూ పెళ్ళి పనులు చేస్తూ తిరగాలి గానీ ... ఇప్పుడెందుకుట ముసుగేసుకుని అంతఃపురంలో కూర్చోడం? అంతగా కావాలనుకుంటే పెళ్ళదీ అయిం తర్వాత, పెళ్ళి వంటకాలన్నీ దగ్గరుండి భర్తకి తినిపించు కోవచ్చు. ఎవరు వద్దంటారు? ఇదంతా చూస్తుంటే హద్దుమీరినట్లుగా లేదూ...!?"

"చుట్టపక్కాలతో కిటకిటలాడుతున్న నిండింట్లో అలిగి కూర్చుంటుందా? ఏవన్నా అడిగితే అతను తింటంలేదు కనక నేనూ తినను అంటుందా?"

"కొత్త జంట ఎంత చూడముచ్చటగా వున్నారో? చూడ్డానికి రెండు కళ్ళూ చాలవనుకో...? హాయిగా చూడక, తిండి తినకుండా ఎవరిని ఉద్ధరిద్దామనుకుంటోంది? అందరి ముందూ ఆ అన్నా వదినలకి ఎంత తలవంపుగా వుందో ఏవిటో? చెప్పద్దూ ... దేనికన్నా హద్దుండాలి."

"నీకూ, నీ అన్నగారికీ మధ్య ఇరవైయేళ్ళ అంతరం వుంది. తండ్రంతటివాడు, చిన్నప్పటి నుంచీ నీ ఆలనా పాలనా చూడ్డమే కాకుండా, మతిలేని వాడితోనే అనుకో ... అయినా తన చేతుల్తో నీకు పెళ్ళంటూ చేశాడా లేదా? అప్పట్నించీ నీ భారమే కాకుండా మతీమతీ లేని నీ మొగుడి భారం కూడా తనే నెత్తినేసుకున్నాడా? ఇంతింటిలో ఏదో ఒక మూల పడుంటుందిలే అని అనుకోకుండా మేడ మీది గది నీకంటూ కేటాయిం



చాడా లేదా ... ఎంత చేసినా ఓ మెప్పు...మెహర్బానీ లేకపోగా...ఇదెక్కడి ధోరణంట?''

''ఒక పిచ్చివాడ్ని మందలించినందుకు, పోనీ ... అందరి ముందూ ఓ తోపు తోశాడే అనుకో, అంత మాత్రం చేత మన్వీ తీరున ప్రవర్తిస్తావా?''

ఆ రకంగా నలుగురూ నాలుగు మాటలూ చెడా మడా అడిగేశారు. అంతటితో ఊరుకోలేదు. కృతజ్ఞతా విహ్వలంగా వున్న 'అఖిల' ఆ క్షణంలో ఎలా వుంటుందో చూడాలన్న కుతూహలంతో ఆమె గది ముందు గుమి గూడారు కూడానూ. ఆ గుంపులో ఆమె అంటే సానుభూతి వున్నవారు కూడా లేకపోలేదు. అయినా వారి ఆతిథ్యం స్వీకరిస్తూ, ఆ ఇంటివారికి ఎదటి పక్షంలో చేరలేరు కదా! అంచేత అయ్యో పాపం అని మాత్రం మనసులో అనుకున్నారు. దయ, జాలి మూర్తీభవించినవాళ్ళు ... ఆ మాత్రం మనసులోనన్నా అనుకోలేరా? మహా అయితే ''జరిగింది తలుచుకుంటే గుండె తొలిచేసినట్టుగా వుందనుకో... మతిలేనివాడి చర్యలని ఉపేక్షించాల్సింది పోయి, ఇలాటి శుభ సమయంలో అందరిముందూ గెంటేస్తాడా? తప్పుకాదూ! తన ఇంట్లో తల దాచుకుందనేగా అలుసంతానూ? డబ్బున్నదయితే ఇలా ప్రవర్తించేవారాంట?''

ఈ సానుభూతి అంతా పైనున్న కాస్సేపే. కింద కెళ్ళిం తర్వాత కొత్త ట్యూన్ వినిపిస్తారు. ఎందుకు వినిపించరూ... ఎంత సానుభూతిని చూపించినా ''నే నివన్నీ వినే స్థితిలో లేను. దయచేసి మీరు క్రిందికి వెళ్ళండని అఖిల అన్న తర్వాత, వీళ్ళేనన్నా జీసస్ క్రీస్తులా ... శ్రీ చైతన్య మహాస్వాములా ట్యూన్ మార్చకుండా వుండడానికి?

అయినా ఇదంతా సాయంకాలంనాటి ప్రహసనం. అయితే ఆనాటి రాత్రి, అదీ అతిథులంతా వెళ్ళింతర్వాత అందమైన అల్లుడ్ని సంపాదించిన తన తెలివికి, తన ఘనతకీ తానే మురిసిపోతున్న సతీనాథ్‌కి వున్నట్టుండి బావమరిది గుర్తొచ్చాడు. ''ఇంతకీ ఖితీష్ అన్నం




తిన్నాడా లేదా'' అని వాకబు కూడా చేశాడు. బహుశా ఉదయం జరిగిన సంఘటన గుర్తొచ్చి వుండచ్చు. చేతికి పట్టినంతా తీసుకుని హాల్లో ... అంతమంది మధ్యా కూర్చుని ఆబగా తింటున్న బావమరిదిని చూసేసరికి విపరీతమైన కోపం వచ్చి దురుసుగా ప్రవర్తించాడు. అది గుర్తొచ్చి వుండొచ్చు. అలా చేసినందుకు అతడేమీ బాధపడట్లేదనుకోండి. ఎందుకంటే, తనూ రక్తమాంసా లున్న మనిషే కదా! అంతమంది సమక్షంలో అడివి మనిషిలా, అనాగరికంగా ప్రవర్తిస్తున్న 'ఖితీష్' ని చూస్తే ఆ క్షణంలో ఎవరైనా అలాగే స్పందిస్తారు. తోసేసినంత మాత్రాన పిచ్చివాడలా రెచ్చిపోతాడని ఎవరను కున్నారు? సతీనాథ్ కూడా అంతే. ఏదో వంటింటి చుట్టూ తిరుగుతూంటాడు లెమ్మనుకున్నాడు గానీ ... చెల్లెలు కనిపించకపోయేసరికి, చీకటిపడ్డా క్రిందికి దిగి రాకపోయేసరిగ్గానీ విషయం ఇంత తీవ్రంగా వుందని తెలీలేదు సతీనాథ్‌కి. ఆమె గైరుహాజరువల్ల సతీనాథే కాదు, మొత్తం పెళ్ళివారంతా ఇబ్బందిపడ్డారనే చెప్పచ్చు.




సతీనాథ్ ఎప్పుడయితే తన బావమరిది గురించి పరామర్శలు చేయ ప్రారంభించాడో, అప్పుడు ... అఖిల పెద్ద వదిన కాస్త అసలు విషయం అతని చెవిలో వేసింది. ''అసలేం జరిగిందో కళ్ళారా నే చూడలేదుస్మీ. నిజం చెప్పద్దూ ... కర్ణాకర్ణిగా విన్నదాన్ని బట్టి తెలిపింది మాత్రమే చెప్తున్నాను. పెళ్ళికొచ్చిన పెద్దలందరి ముందూ మీరు మీ చిన బావమరిదిని తోసేశార్ట గదా! అందుకు అలిగిన మీ చెల్లెలు తన భర్తను గదిలోకి తీసుకుపోయి తలుపులేసుక్కూర్చుంది. అప్పట్నుంచీ ఇహ మేడ దిగితే ఒట్టు. అసలా తినుబండారాలన్నీ మీ బావమరిది చేతిలో కెలా వచ్చాయో తెలుసా? వంట వాళ్ళందర్నీ బెదరగొట్టి బలవంతంగా ఎత్తుకొచ్చేశాడ్ట...'' బుగ్గలు నొక్కుకుంటూ చెప్తున్న ఆ పెద్ద వదినగారి కష్టానికి ఫలం దక్కింది... ''చేసేవన్నీ అప్రతిష్టపనులు. ఏవన్నా అంటే మూతి బిగింపులు...'' అంటూ సతీనాథ్ విసుక్కున్నాడు గదా మరి!

''ఇంకా ఎక్కడయ్యిందీ ... మీరు తిట్టిం తర్వాత ఆయనగారు వెర్రెత్తిపోయి, కోపం పట్టలేక చేతిలో వున్న తినుబండారాలన్నిట్నీ ... గదిలోనూ, మెట్ల మీదా ... అలా ఎక్కడబడితే అక్కడ ఇష్టమొచ్చినట్లు విరజిమ్మేశాడట కూడానూ. సరే, అవన్నీ పిచ్చివాడి పిచ్చి చేష్టలను కోండి. మధ్యలో మీ చెల్లెలి కెందుకంట అంత పట్టుదల?'' అంటూ ముక్తాయించింది.

అంతా విన్న తర్వాత కూడా శాంతమూర్తిలా ఎలా వుంటాడు చెప్పండి. శుభకార్యం జరిగిన ఇల్లు కాబట్టి సరిపోయింది గానీ ... లేకపోతే తగిన గుణపాఠం చెప్పివుండేవాడే. చెల్లెలి అనాగరిక ప్రవర్తనని తన భార్య ద్వారా విని కూడా అతడంత ఉదారంగా వుంటాడని ఎవరూ అనుకోలేదు. పైగా చెల్లెలి గుమ్మం దగ్గరికి వెళ్ళి ''చేతులెత్తి దణ్ణం పెడుతున్నాను. రామ్మా! కిందికి దిగిరా. అందరం కలిసి భోంచేద్దాం'' అని అంటాడనీ ఊహించలేదు ఎవ్వరూ.

అతగాడి అభ్యర్థనకి ప్రతిగా వణుకుతూన్న స్వరం వినబడింది.

'అదంతా నా ఊహేమో ' అనుకున్నాడు సతీనాథ్.

అంతలో — ''దయచేసి మీరలా మాట్లాడకండి ... ప్రస్తుతం నేనేమీ తినలేని స్థితిలో వున్నాను. దానికి తోడు భయంకరమైన తలనొప్పి. నన్ను బలవంత పెట్టకండి ...'' ఎంతో నిశ్చలంగా వుందా గొంతు.

' మన దృష్టికి పిచ్చివాడయినా, ఆమెకి భర్తే గదా! బాధపడ్డంలో తప్పు లేదు ' అని మనసుకి సర్ది చెప్పు కున్నాడు కూడానూ.

మరుక్షణంలో ''అంతగా తినలేనని చెప్తుంటే నే బలవంతం చెయ్యనులే. తినక్కర్లేదు. మాతో సరదాగా కూర్చుందువుగాని. నే కిందకి వెళ్ళి ఖితీష్‌కి అన్నం పంపిస్తాను. అతగాడు తిన్న తర్వాతే వద్దువుగాని. ఏం ...'' అంటూ రాజీకొచ్చాడు.

''అతడేమీ తనడు ...'' రివ్వున దూసుకొచ్చిన ఆ సమాధానం విన్న తర్వాత కూడా సహనంగా వుండా లంటే ఎలా వుంటాడు చెప్పండి? అంచేత విసవిసా క్రిందకి వెళ్ళి ''ఇంత కృతఘ్నురాల్ని నే నెక్కడా

చూడ్లే'' ధంటూ బిగ్గరగా ప్రకటించాడు.

సరిగ్గా అదే సమయానికి మేడ మెట్లెక్కబోతున్న అమోల్ కి సతీనాథ్‌ని ఢీకొన్నంత పనయ్యింది. అత గాడ్ని చూసిన సతీనాథ్ ''మువ్వొక్కడివే మిగిలిపోయావన్న మాట'' అని వ్యంగ్యపు విసురు విసిరాడు కూడా.

అప్పటికే అర్థరాత్రి అయ్యింది. పొరుగింటి అబ్బాయిగా తప్ప ... అతనికీ, వీళ్ళకి మధ్య ఏవిధమైన బంధుత్వమూ లేదు. ఏ బంధాలతోనూ సంబంధం లేకుండా పరోపకారం చెయ్యడం అతని స్వభావం. ఆఖరి బేచ్‌కి వడ్డనలో సాయం చేద్దామని వచ్చాడతగాడు. రాగానే ''అఖిల'' ఆగడమంతా విన్నాడు. ఆమె ముఖత: అసలు విషయాన్ని తెలుసుకుందామని బయల్దేరాడు.

చెల్లెలి మీది కోపం కొద్దీ అమోల్‌తో వ్యంగ్యంగా మాట్లాడాడు గాని, స్వతహా అతడంటె అభిమానమే సతీనాథ్‌కి. ఇతగాడు చెప్పినా వింటుందన్న నమ్మకం మాత్రం సతీనాథ్‌కి లేదు. అమోల్‌కి సైతం ఆ నమ్మకం లేదనుకోండి. ఎవరు ఎన్ని చెప్పినా వినకుండా పొద్దుట్నుంచీ మొండిగా నిలబడిన అఖిల ఆ క్షణంలో ఎలా వుంటుందో చూడాలనే కుతూహలం కొద్దీ వెళ్తున్నాడు తప్ప, తను చెప్తే వింటుందన్న నమ్మకంతో మాత్రం కాదు.

అమోల్ పైకి రావడం చూసి, తలుపు మూస్తున్న దల్లా ఆ ప్రయత్నం మానుకుని తలుపు ఓరగా తెరచి నిల్చుంది అఖిల.

చీకట్లో నిల్చున్న అఖిల ఆకారం స్పష్టంగా కనిపించడం లేదు. లైటు కూడా వేసుకోలేదేం చెప్మా! పోనీ అగ్గిపుల్ల వెలిగించి, ఆ వెలుగులో ఆమె ఎలా వుందో చూడనా అని అనుకున్నాడు. కానీ ఆ ప్రయత్నమేమీ చెయ్యకుండా ''లైటు వేసుకోలేదేం అఖిలా'' అని అడిగాడు.

''లైటు వేసుకోకపోతేనేం...?'' ప్రశ్నకు ప్రశ్నే సమాధానంలా అంది అఖిల.

''నువ్వలా అంటే ఇంకేం మాట్లాడతాను? చీకట్లో దయ్యంలా కనిపిస్తున్నావని అడిగానే తప్ప ...'' అతగాడి పరిహాస ధోరణిని పట్టించుకోకుండా నిల్చుంది అఖిల.

ఒక చిత్తరువులా నిల్చున్న ఆమెని చూస్తూ స్పష్టంగా ఇలా అన్నాడు - ''ఖితీష్ పట్ల ఎంత దురుసుగా ప్రవర్తించినా, నువ్వు తీసుకున్న నిర్ణయం మాత్రం చాలా అనుచితంగా వుంది ... చాలా ఇబ్బందిగా వుంది'' అంటూ నసుగుతున్న అతన్ని చూసి పకపకా నవ్వింది అఖిల. అలా నవ్వుతూనే ''మధ్యలో నువ్వెందుకంట ఇబ్బందిపడడం'' అని అడిగింది.

అలాటి సిగ్గుమాలిన ప్రశ్నకి సమాధానమేం చెప్తా మలే అనుకున్న అమోల్‌కి వెలుగులో అఖిలని చూడాలన్న కుతూహలం రానురానూ పెరుగుతోంది.

అఖిల అన్నగారు ఆమెకి చాలా అన్యాయం చేశాడు. ఆ అమ్మాయి ఇష్టాఇష్టాలని పట్టించుకోకుండా చెల్లెలి పెళ్ళి ఒక పిచ్చివాడితో జరిపించాడు. అయినా కూడా అన్నగారికి వ్యతిరేకంగా మాట్లాడలేదు. తనని, తన భర్తని అత్తింటి నుంచి గెంటేసినప్పుడూ, అన్నగారి పంచన చేరాల్సి వచ్చినప్పుడూ పెదవి విప్పింది లేదు. అంతే కాదు, ఎవరితోనూ ఎప్పుడూ ఏవిధమైన ఫిర్యాదూ చెయ్యలేదు. ఆఖరికి ''అమోల్'' పిరికితనంపై కూడా ఎప్పుడూ ఏవిధమైన వ్యాఖ్యానమూ చెయ్యలేదు. తన పెళ్ళికాక పూర్వం ఎలా అయితే ఇంటి పని పాటలన్నీ తన నెత్తినేసుకుని చేసేదో, అలాగే ఇప్పుడు కూడా చేస్తోంది. ఎప్పుడు చూసినా ఏదో ఒక పని చేస్తూనే కనిపించేది. విసుగూ విరామం లేకుండా పని చేస్తూ, ఏ రకమైన తలపులకి తావులేని రీతిలో తన భావాలని, అనుభూతులని పీకనొక్కేసి, ఆ రకంగా గుండె తలుపుల్ని శాశ్వతంగా మూసేసి విరాగిలా బ్రతుకుతోంది. ఇదంతా అమోల్‌కి తెలుసు. ఇంత జరిగినా పెదవుల మీది చిరునవ్వు చెరగకుండా ఎప్పుడూ తాను నవ్వుతూ నలుగుర్లోనూ కలిసిపోవడానికే ప్రయత్నిస్తూంటుంది అఖిల.

'ఖితీష్' కొద్దిసేపు కన్పించకపోయేసరికి ''నా వెల లేని రత్నమాణిక్యాన్ని చూసి చాలాసేపయినట్టుంది. ప్రపంచాన్ని త్యజించిన విరాగి, ఎలా వున్నాడో ఏవిటో చూసి రానివ్వండి'' అంటూ పరిహసిస్తుంది. నలుగుర్తోనూ కబుర్లాడేది కాస్తా ''వేళ మించిపోయినట్టుగా వుందే. మా స్వాములారు ఈ పాటికి వంటింట్లో ప్రత్యక్షమయ్యే వుంటారు'' అంటూ భర్త సేవకై పరుగులు పెడుతూ వుంటుంది. అదీకాకపోతే ''నేనిలా మీతో కబుర్లాడుతూ కూర్చుంటే, మా లార్డుగారికి చాలా కోపం వస్తుంది. నే పోతా బాబూ'' అంటూ పనిలో జొరబడుతుంది. ఇలా నవ్వుతూ కాలక్షేపం చేస్తూ, ఆ నవ్వు చాటున తన బతుకులోని వెలితిని నలుగురికీ తెలియనివ్వకుండా తామరాకు మీద నీటి బొట్టులా కాలక్షేపం చేసేస్తోంది. తన భర్తని ఎవరైనా ఆటపట్టిస్తే వారి జతకట్టి పిచ్చి భర్తతో మేలమాడేది. అలాటి అఖిల ఇవాళ జరిగిన చిన్న సంఘటనకి తన ధోరణే మార్చుకుంటుందా? ఇదంతా చూడబోతే సతీనాథ్ భార్య చెప్పిందే నిజమనిపిస్తోంది. తన ఈడుదే అయిన మేన కోడలు తెలివిగల, అందమైన భర్తను పొందగలిగినందుకు ఈర్ష్యపడుతున్నట్టుగా వుంది. అవును, తప్పకుండా ఇది జెలసీయే. భర్తంటే అంతగౌరవం ఎప్పుడుందిట ఈవిడకి? ''తన భర్త పిచ్చివాడని ఏనాడూ బాధపడి


## గవేషణ

గవాక్షంలో నుంచి గదిలోకి
గంతువేసింది దౌర్జన్యం
కత్తిపోట్లకి తట్టుకోలేక
నెత్తురుకక్కి మరణించింది సౌజన్యం

పట్టపగలు నట్టనడివీథిలో
పట్టుపడకుండా వెళ్ళిపోయింది దౌర్జన్యం
సానుభూతిపరులు నిర్మించిన పాలరాతి
సమాధిలో పవ్వళించింది సౌజన్యం

దానవులు విజృంభించిన ధరామండలంలో
మానవులకోసం జరుగుతోంది అన్వేషణ!
యెడారిలో పుడిసెడు నీళ్ళకోసం
ఇసుకలో తైలధారకోసం గవేషణ!

— డాక్టర్ దాశరథి




నట్టే వుండదు అఖిలని చూస్తే?'' అని వాళ్ళ పెద్ద వదిన ఎప్పుడూ అంటూండేది కూడాను.

ఇలా మనసులో పరిపరివిధాల అనుకున్నా పైకి మాత్రం ''ఎందుకింత మొండిగా, కఠినంగామాట్లాడు తున్నావ్'' అంటూ వాపోయాడు.

''నా మొండితనం గ్రహించడానికి ఇంతకాలం పట్టిందా మీకు? నా గొడవ మీ కెందుకు? మీ పనేదో మీరు చేసుకోలేరా?'' అంటూ నిలదీసింది.

ఆ ధోరణికి బాధపడ్డా, వెనక్కి తిరిగి వెళ్ళదలచు కోలేదు. మరోసారి ప్రయత్నించి చూద్దాం అనే అను కున్నాడు. ''అఖిలా ... ప్లీజ్ నా మాట విను. ఎందుకింతగా ఒత్తిడి చేస్తున్నానో అర్థం చేసుకో...పోనీ నీకు ఒంటరిగా వుండాలన్పిస్తే నువ్వుండు. మధ్యలో క్షితీష్ నెందుకు గదిలో బంధించడం? పెళ్ళివారం దరితో కూర్చుని తినాలని ఎంత సంబరపడ్డాడో



తెలుసా... ఆ బద్మాష్‌లు నన్ను పట్టించుకోరు. నువ్వు వడ్డిస్తావా'అని ఎంత జాలిగా అడిగాడో తెలుసా...''

''నిజంగానా? అయ్యో ... ఎంతపనైంది? అయినా ఇంకెవరూ తనపై జాలి చూపించనవసరం లేకుండా తానే ...''

అఖిల గొంతేనా అది ... ఆమె మాటల్లాగే గొంతు కూడా ఎంత కొత్తగా వుంది? ఏ భావమూ ఆ గొంతులో పలకడంలేదు. ఎంత పొడిపొడిగా మాట్లాడుతోందో! పూర్వం అలా మాట్లాడేదా? మాటలానే స్వరం కూడా ఎంత వినసొంపుగా, మధురంగా వుండేదో...ఏదీ... ఎక్కడికి పోయిందా మాధుర్యమంతా?

చిన్నప్పుడు కలిసి ఆడిన ఆటలు ... అప్పటి తమ స్నేహం ఏదీ గుర్తున్నట్టుగా లేదు తన నేస్తానికి అని కూడా అనుకున్నాడు. తనెలాగూ తినదు సరే, క్షితీష్‌ని పంపమన్నా ''ఆయన కూడా తినరు'' అని ముందే చెప్పేస్తోందామె.

''ఇవాళ తినకుండా ఆపుతావు. మహా అయితే రేపు కూడా ఆపగలవు. ఆ తర్వాతేం చేస్తావు.''

అడిగిందానికి సూటిగా సమాధానం ఇవ్వచ్చు కదా. అబ్బే. మాటకు ముందు నవ్వేలా వస్తోంది! అందు లోనూ ఒఠ్ఠి పిచ్చినవ్వు. పెద్దపెట్టున అలా నవ్వుతూనే ''అయ్యో అమోల్! మీ కెలా చెప్పేది ... క్షితీష్ రేపే కాదు, ఇంకెప్పటికీ తినడే తినడు'' ఆ స్వరస్థాయి రానురానూ తగ్గిపోతోంది.

అప్పుడు ఆమె నిజంగానే దయ్యంలా కనపడిందో ఏమిటో ... వున్నట్టుండి 'అఖిలా' అంటూ ఆందోళనగా ఆమెని సమీపించి, ఏ జన్మానా చెయ్యని పని ఒకటి చేశాడు. అఖిల చేతిని పట్టుకుని, దగ్గరకు తీసుకుని నెమ్మదిగా నడిపించి, ''దయచేసి లైటు వెయ్యి అఖిలా'' అంటూ అర్థింపుగా అడిగాడు.

''ఎందుకులే ...'' అంటూ తనను పట్టుకున్న అమోల్ చేతుల్ని మృదువుగా విడిపించుకోబోయింది.

''ఎందుకేమిటి? ఏం జరిగిందీ ఈ చీకట్లో తెలీడం లేదు.''

''ఏమంత పెద్ద విశేషం జరిగిందని-చూడలేకపోతు న్నాను అనుకోవడానికి!'' ఎంత నిర్లిప్తంగా మాట్లాడు తోందో!

''నాకు తెలుసు. ఏదో జరిగింది. నా నుంచి దాచలేవ్. నన్నోసారి లోపలికి రానీ. ముందా తలుపుకి అడ్డంలే'' అంటూ దూసుకొచ్చేశాడు.

గదిలోకి వచ్చేస్తాడేమో అన్నట్టుగా గబుక్కున ద్వారాని కడ్డం నిల్చుని ''ఏమీ జరగలేదంటే నమ్మ రేం?'' అంటూ అడ్డుపడింది.

ఆ కొద్దిపాటి సమయంలోనే ఏం చూశాడో ఏమో ... ఒక్క క్షణంలో అమోల్ మొహం అంతలా పాలిపోయిందేం...?

చిన్నప్పటి తమ ఇరువురి స్నేహం తెలిసినవారు కదా! తనిక్కడ ఇంతసేపు వున్నందుకు క్రింద ఏమను కుంటున్నారో ఏమో... తన రాక కోసం వాళ్ళంతా ఎదురు చూస్తూ వుంటారనే విషయం చాలాసేపటిగ్గానీ అమోల్‌కి గుర్తురాలేదు.

మనిషి నిలువునా నీరుకారిపోయి, నీరసంగా ''ఇదెలా సంభవం...'' అంటూ నివ్వెరపోయాడు అమోల్.

అదిగో, అప్పుడు చెప్పుకొచ్చింది అసలు విషయ మంతా. '''ఆ బద్మాష్ ... నన్నేం తిన నివ్వడా? పైగా మెడపట్టి గెంటేస్తాడా...? వెధవాని...వెధవ' అంటూ ఎంత చెప్పినా వినకుండా వెర్రిగా మొహం మొత్తు కున్నాడు'' ఏం చెప్పాలో ... ఏం చెయ్యాలో తోచని అయోమయం. చాలాసేపు మౌనంగా వుండిపోయారు.

''ఇంత కష్టాన్నీ, బాధనీ ఎవరికీ చెప్పుకోకుండా ఇంతసేపు ఎలా నిభాయించుకో గలిగావ్? నువ్వసలు మనిషివా ... రాతి గుండె నీది.''

మౌనాన్ని పటాపంచలు చేస్తూ అమోల్ అన్న మాటలకి చెక్కుచెదరని స్థైర్యంతో ''అయ్యిందచ్చు'' అంది అఖిల.

''క్రింద వున్నవాళ్ళకి ఏమని చెప్పేది?''

అదిగో, అంతవరకూ జడంలా వున్న అఖిలలో చైతన్యం వచ్చింది. తొందరపడి ఏం చెప్పేస్తాడో అని గాభరాపడింది. ''శుభమా అంటూ పెళ్ళి జరిగిన ఇంట్లో ... ఒక రోజన్నా కాకుండా ఇలాటివేం చెప్పద్దు. అయ్యిందేదో అయ్యింది. వాళ్ళ సంతోషంలో నీళ్ళు పొయ్యడం నా కిష్టం లేదు'' అంటూ అమోల్‌ని శాయశక్తులా వారించింది, బ్రతిమాలింది, బామాలింది.

''ఇంత నిగ్రహశక్తి నీ కెక్కడ్నుంచి వచ్చింది.''

''నేనిలా వుండక తప్పదు. అదీగాక, వాళ్ళంత ఆనందంగా కేరింతలు కొడుతుంటే ... నే వెళ్ళి నా బాధని, నా కష్టాన్ని వాళ్ళ ముందెలా వెళ్ళబోసు కోను...?''

''ఈ రాత్రికేం చేస్తావ్?''

''ఏం చేస్తాను. నిద్రపోతాను. మీకు తెలీదు కాని, నా కళ్ళు మూతలు పడుతున్నాయ్. ఒళ్ళు సొలిపోతోంది. ఇంకాసేపు ఇలాగే నుంచుంటే క్రిందపడిపోయేట్టున్నా. పడుకుంటానేం! నిద్రముంచుకొచ్చేస్తోంది.''

మొండి, అడివి మనిషి, కృతఘ్నురాలు అని పిలవబడుతున్న అఖిల నెమ్మదిగా గది తలుపులు మూసేసింది. నాగరికతని జీర్ణించుకోలేని మనిషి కదా? నాగరిక ప్రపంచానికి ఆవలగా మేమమరచి నిద్ర పోయింది.

చీకటి ఇచ్చిన చల్లదనంలో సేదదీరి, పోయిన శక్తిని తిరిగి పుంజుకుంటుందేమో. ఆ బలంతోనే ఎప్పటిలాగే రేపటి ఉదయాన కూడా మేడ దిగి, అతి సామాన్యంగా ఇలా అంటుందేమో : ''పెళ్లివారిల్లు కదా అన్చెప్పి నిన్నటిరోజున మీ కెవ్వరికీ చెప్పలేకపోయాను. ఇప్పటికీ ... మీ అందర్నీ ఇలా ఇబ్బంది పెడుతున్నందుకు నాకు చాలా బాధగా వుంది. అయినా తప్పదుమరి. ఒకసారి వచ్చి చూసి, అతని అంతిమక్రియలకి ఏర్పాట్లు చెయ్యరూ ... ఎంత పిచ్చివాడైనా అతడు స్వయానా మీ బావమరిదే కదా...!'' ●